జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..
గురువారం
29-01-2026



WWW.
DASHANEWS.
COM




# ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

❖ అడిషనల్ కలెక్టర్ పాండు
❖ నిఘా బృందాలకు దిశానిర్దేశం

**దశ, సంగారెడ్డి :** సంగారెడ్డి ఎంతో బాధ్యతతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని అడిషనల్ కలెక్టర్ పాండు సూచించారు.మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ నిఘా బృందాల అధికారులకు, జోనల్ అధికారులకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో అభ్యర్థుల ప్రచార సరళి పరిశీలన, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించడం, ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతర తనిఖీల నిర్వహణ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి,జోనల్ అధికారుల విధులు,బాధ్యతలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, నిఘా బృందాలు సమర్ధవంతంగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, సూచించారు.

ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు అనవసర ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, ఎన్నికల వ్యయం, ప్రచార సరళి, ప్రలోభాల విషయంలో నిఘా బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.ఈ సమావేశంలో ట్రైనింగ్స్ నోడల్ అధికారి రామాచారి, ఎం సి సి నోడల్ అధికారి జగదీష్, జోనల్ అధికారులు, ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి. అధికారులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన సర్పంచ్ దేశ్ పాండే నర్సింగరావు

❖ గ్రామ అభివృద్ధి తమ లక్ష్యం



**దశ,టేక్మాల్ :** దాదాయిపల్లి సర్పంచ్ గ్రామ దేశ్ పాండే నర్సింగరావు, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారిని మర్యాదపూర్వకంగా కలుసుకొని, మన గ్రామానికి సంబంధించిన ముఖ్యమైన సమస్యలను మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.

గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంబంధిత అవసరాలు, అభివృద్ధి పనులపై సవివరంగా వివరణ ఇవ్వగా, మంత్రి గారు సానుకూలంగా స్పందించి, త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా మన గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సర్పంచ్ గారి కృషికి గ్రామ ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నాయకత్వం వల్ల మన గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల కోసం నిరంతరం పరితపించే నాయకత్వానికి ఇది మరో నిదర్శనం.మన గ్రామానికి మంచి రోజులు రాబోతున్నాయని తెలిపారు.

## ఉచిత నట్టల నివారణ పంపిణీ చేసిన సర్పంచ్ బికోజి



**దశ, తుంగతుర్తి:** తుంగతుర్తి మండలం బపన్ బాయి తండా గ్రామంలో బుధవారం నాడు గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టాల నివారణ మందల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ బికోజి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గొర్రెలకాపరులందరూ ప్రభుత్వం అందించే ఉచిత నటల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని, ఈ మందులు వాడినట్లయితే గొర్రెలు, మేకలు ఎలాంటి రోగాలు పడకుండా ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ,డాక్టర్, పాలకవర్గ సభ్యులు ,రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్‌లో భాగంగా రహదారిపై ఉన్న దుబ్బ మట్టిని తొలగించిన సర్పంచ్ మల్లెపాక సాయిబాబా

**దశ,తుంగతుర్తి:** ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వంచేపడుతున్నస్వచ్ఛభారత్‌కార్యక్రమంలోభాగంగాతుంగతుర్తిమండల కేంద్రంలో పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయి బాబా ఆధ్వర్యంలో రహదారిపై పేరుకుపోయిన దుబ్బ మట్టిని తొలగించే కార్యక్రమాన్నిచేపట్టారు. గ్రామంలోని ప్రధాన రహదారిపై మట్టి పేరుకుపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సర్పంచ్ చొరవ తీసుకుని వెంటనే శుభ్రత కార్యక్రమాలు ప్రారంభించారు. రహదారిని శుభ్రం చేయడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెపాక సాయి బాబా మాట్లాడుతూ... గ్రామాన్ని శుభ్రంగా, పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛ భారత్ లక్ష్యాలను గ్రామ స్థాయిలో అమలు చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పంచాయతీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొని సర్పంచ్ చేపట్టిన చర్యలను అభినందించారు.

# యూనిఫాంలో ఉన్న మానవత్వం

## మెదక్ అదనపు ఎస్పీ సేవాభావం





❖ క్షతగాత్రులను స్వయంగా అంబులెన్సులో ఎక్కించిన అదనపు ఎస్పీ మహేందర్
❖ విధి మించి మానవత్వం చాటిన వైనం
❖ గన్ మన్ ప్రశాంత్, డ్రైవర్ గోవర్ధన్ సేవలు భేష్

**దశ, మెదక్**మెదక్ నియోజకవర్గ పరిధిలోని అక్కన్నపేట గ్రామ శివారులోని అక్కన్నపేట ఫారెస్ట్ పార్క్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బస్వాపూర్ గ్రామం నుంచి పాతూర్ సంతకు వెళ్తున్న ఆటో అదుపు తప్పి ట్రాక్టర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఢీకొన్న తీవ్రతకు ఆటో పూర్తిగా ధ్వంసమై, అందులో ప్రయాణిస్తున్న ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. అదే వాహనంలో ఉన్న మరికొందరు తీవ్రంగా గాయపడగా, ప్రమాదంతో రహదారిపై ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది.

ఇదే సమయంలో రామాయంపేట వైపు వెళుతున్న మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ప్రమాదాన్ని గమనించి వెంటనే వాహనం ఆపి ప్రమాద స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను ఆదుకునేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో అదనపు ఎస్పీ మహేందర్ తన గన్‌మన్ ప్రశాంత్, డ్రైవర్ గోవర్ధన్, కాట్రియాల్ గ్రామ సర్పంచ్ సహాయంతో గాయపడిన వారిని స్వయంగా అంబులెన్సులో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు.

అంతటితో ఆగకుండా, రోడ్డంతా శుభ్రపరిచి, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి వాహనాల రాకపోకలను సజావుగా కొనసాగించారు. అదనపు ఎస్పీ మహేందర్, సిబ్బంది చూపిన మానవత్వం, సేవాభావం అక్కడున్న ప్రజలను తీవ్రంగా ఆకట్టుకుంది. విధి నిర్వహణకే పరిమితం కాకుండా ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడం పోలీస్ శాఖ సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచిందని స్థానికులు కొనియాడారు.

# నడిగూడెంలో సి యస్ సి నిర్మాణ పనులకు శంకుస్థాపన

**దశ నడిగూడెం :** తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు ప్రత్యేక నిదులు కేటాయిస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా చేపట్టే కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్,రామాపురం సర్పంచ్ భూతుకూరి వెంకటరెడ్డి లతో కలసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజలు బహిరంగ ప్రదేశాలలో మలమూత్రాలు చేయరాదని కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను ఉపయోగించుకోవాలని కోరారు.గ్రామంలో మరుగుదొడ్లు లేని గృహాలలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రజల ముందుకు రావాలని కోరారు. మంత్రివర్యులు ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు మండలంలో అభివృద్ధి పనులకు అత్యధిక నిధిలు కేటాయిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాల్సుర్ నాయక్,ఏపిఒ రవి, ఏపియం దుర్గా ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,జిపిఒ కోటయ్య,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్నా లింగయ్య,దున్నా మనిషా ప్రదీఫ్,నాగవరపు సరస్వతి రాము,గుండు మహీందర్ ప్రసాద్,కాసాని మాదవి గోపినాథ్,నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీను,గుండు చిన్న శ్రీను,కాసాని శివకృష్ణ,కత్తి విజయ్,రసీద్,ఇసి శ్రీనివాస్, టిఏ అంజిరెడ్డి, సి ఓ లు విజయ్,కృష్ణ,సిసి శ్రీనివాసరావు,వెలుగు సిబ్బంది జ్యోతి,ఉమా,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,ఉపాధి కూలీలు లక్ష్మీ,శ్రీలేఖ, అలివేలమ్మ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## సొంత గూటికి మాజీ కౌన్సిలర్ తుపాకుల సునిల్ కుమార్


❖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గారు మాజీ కౌన్సిలర్ సునీల్ కుమార్ గారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు



**దశ, సంగారెడ్డి :** ఆందోల్-జోగిపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్ త న అనుచరులతో కలిసి సంగారెడ్డిలోని తన నివాస గృహంలో తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖతో పాటు సైన్స్ & టెక్నాలజీ శాఖల మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గారు మాజీ కౌన్సిలర్ సునీల్ కుమార్ గారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా, కట్టుదిట్టంగా పనిచేయాలని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా సమిష్టిగా కష్టపడి పనిచేస్తూ ప్రజల నమ్మకాన్ని మరింత బలపరచాలని మంత్రి గారు దిశానిర్దేశం చేశారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణి




తేది: 23-Dec-2025
నెం:360419/CMRF/2025
ఎనుముల రేవంత్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ/శ్రీమతి Gangamolla Prameela గారికి
మీ దరఖాస్తును పరిశీలించి, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 34,000/- లు మంజూరు చేయడమైనది. చెక్కు నెం. 112462 తేది: 23-Dec-2025 జతపరచడమైనది. మీకు మంచి జరగాలని కోరుకుంటూ.
మీ భవదీయ,
(ఎనుముల రేవంత్ రెడ్డి)
GANGAMOLLA PRAMEELA
C/O GANGAMOLLA PRAMEELA
BODMATPALLY VILLAGE
TEKMAL(M),MEDAK District
Mobile No. 9346265959
36

**దశ, టేక్మాల్:** మెదక్ జిల్లా అందోల్ ని యో జ క వ ర్గం టేక్మాల్ మండలం బొడ్మాట్ పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంకి చెందిన గంగమొల్ల జైపాల్ భార్య ప్రమీల కు 34,000 సీఎం సహాయ నిది నుండి మంజూరు అయినా చెక్కును తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ఫోరమ్ కార్యదర్శి అవినాష్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పు శంకరప్ప అం దిం చా రు . వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీలకు అతీతంగా ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానరసింహ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్నము అని అన్నారు.

# అత్యాధునిక వైద్య విధానంతో ఆపరేషన్ లేకుండా చికిత్స

❖ అకలేసియా కార్డియా బాధితురాలికి ఉపశమనం
❖ మలక్‌పేట యశోద ఆసుపత్రి వైద్య బృందం విజయం




**దశ సూర్యాపేట ప్రతినిధి :** ఆహారం మింగలేని అరుదైన వ్యాధి అయిన అకలేసియా కార్డియాతో బాధపడుతున్న సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన 63 ఏళ్ల మహిళకు మలక్‌పేట యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు అత్యాధునిక వైద్య విధానంతో ఆపరేషన్ లేకుండా విజయవంతంగా చికిత్స అందించినట్లు యశోద ఆసుపత్రి మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రలాజిస్టు డాక్టర్ ఎన్. కిషన్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ చిదుర శ్రీనివాస్ లు తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్డు భాస్కర ఇన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఆహారం మింగడంలో తీవ్ర ఇబ్బందులు, ఛాతీలో నొప్పి, బరువు తగ్గడం వంటి సమస్యలతో బాధపడుతున్న ఆమె ఆసుపత్రిలో చేరారని తెలిపారు. వైద్య పరీక్షలు ప్రత్యేక ఎండోస్కోపిక్ మూల్యాంకనంలో రోగికి టైప్-I అకలాసియా కార్డియాగా నిర్ధారణ కావడంతో మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రలాజిస్టు వైద్యులు డాక్టర్ ఎన్.కిషన్ పర్యవేక్షణలో ఆధునిక పి.ఒ.ఇ.ఎమ్ (పర్ ఓరల్ ఎండోస్కోపిక్ మయోటోమీ) అనే అత్యాధునిక ఎండోస్కోపిక్ చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ విధానం ద్వారా శస్త్రచికిత్స లేకుండానే అన్నవాహిక కండరాల ఒత్తిడిని తగ్గించి, ఆహారం సజావుగా లోపలికి వెళ్లేలా చేసినట్లు చెప్పారు. చికిత్స అనంతరం రోగి ఆహారం మింగగలగడం పూర్తిగా మెరుగుపడిందని వైద్యులు తెలిపారు. ఎలాంటి సంక్లిష్టతలు లేకుండా చికిత్స పూర్తయ్యిందని, రోగి ఆరోగ్యం వేగంగా కోలుకుందని పేర్కొన్నారు. యశోదా హాస్పిటల్‌లో ఉన్న అత్యాధునిక ఎండోస్కోపిక్ సదుపాయాలు, అనుభవజ్ఞులైన గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్య బృందం సమగ్ర వైద్య నిర్వహణ వల్లే ఈ క్లిష్టమైన చికిత్స విజయవంతమైందని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో మలక్‌పేట యశోద ఆసుపత్రి సీనియర్ మేనేజర్ వాసుకిరణ్ రెడ్డి, ఏజీఎం వినయ్ కుమార్, మేనేజర్ స్వాగత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర నుంచి యాదాద్రికి పులి జర్నీ



**దశ, నల్గొండ:** మహారాష్ట్ర సరిహద్దుల నుంచి బయలుదేరిన ఓ మగ పులి.. తెలంగాణలోని 19 జిల్లాల మీదుగా 375 కిలోమీటర్లు ప్రయాణించి యాదాద్రి జిల్లాకు చేరుకుంది. గత 50 ఏళ్లలో ఈ ప్రాంతంలో పులి ఆనవాళ్లు కనిపించడం ఇదే తొలిసారి. అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.మహారాష్ట్ర సరిహద్దుల నుంచి బయలుదేరిన ఒక మగ పులి.. తెలంగాణ అడవుల గుండా సుమారు 375 కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణం చేస్తూ ప్రస్తుతం యాదాద్రి జిల్లాకు చేరుకుంది. తిప్పేశ్వర్ వన్యప్రాణి అభయారణ్యం నుంచి ప్రారంభమైన ఈ పులి ప్రయాణం.. గత రెండు నెలలుగా రాష్ట్రంలోని సుమారు 19 జిల్లాల మీదుగా సాగుతూ ఇప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లాలో అడుగుపెట్టింది. రాజధాని హైదరాబాద్‌కు కేవలం 60 కిలోమీటర్లు, ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టకు కేవలం 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న దత్తాయిపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లో పులి పాదముద్రలు కనిపించడంతో అటవీ శాఖ యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గడిచిన 50 ఏళ్ల కాలంలో ఈ ప్రాంతంలో పులి ఆనవాళ్లు కనిపించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

## మల్లన్న ఆలయం చుట్టూ చెట్ల తొలగింపు



**దశ, దౌల్తాబాద్:** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం మల్లేశంపల్లి గ్రామంలో పురాతన మల్లన్న ఆలయం చుట్టూ ఉన్న చెట్లను గ్రామస్తులు, గ్రామ పాలక వర్గం సభ్యులు జేసీబీ సహాయంతో తొలగించారు. ఆలయం పరిసర ప్రాంతాన్ని శుభ్రం చేశారు. దీంతో ఇన్ని రోజు చెట్ల మధ్య ఎవరికి కనిపించని ఆలయం నేడు అందరికీ కనిపించడం తో గ్రామస్థులు త్వరలో పూజలు కూడా కొనసాగిస్తాం అన్నారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు అందుబాటు లోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ గణేశ్, వార్డు సభ్యులు రమేష్, నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైక్రో బ్రూవరీల అనుమతుల్లో భారీ అవినీతి: మాజీ మంత్రి హరీష్ రావు



**దశ, హైదరాబాద్:** అబ్కారీ శాఖలో అవినీతి జరుగుతుంది. రాష్ట్రంలో మైక్రో బ్రూవరీస్ 110 అప్లికేషన్లు వచ్చాయి. 110 అప్లికేషన్లలలో 25 ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. మంత్రి కోటా 4 ముఖ్య నేత కోటా 21 సెలెక్ట్ చేసుకున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 25 మొదట ఇస్తారట. ఈ మధ్య ముఖ్య నేతకు తోడై నీడై ఇంట్లోనే ఉంటాడు ఆ నాయకుడు. ఈ మధ్య వార్తల్లో ఉన్నారు. కారు నేరుగా ముఖ్య నేత ఇంట్లోకి వెళ్తుంది. ఈ మధ్య ఆ ముఖ్య నేత తిరుపతి వెళ్తే కూడా నీడగా ఉన్నాడు వెంటే ఉన్నాడు. ఒక్కొక్క బ్రూవరీకి ఒక్క కోటి 80 లక్షల ధర నిర్ణయించారు. ఒక్కటీన్నర ముఖ్యనేతకు మిగతా 30 లక్షలు తోడు నీడకు. 21 తోడు నీడ ఫైనల్ చేసుకున్నారు, 4 మంత్రి ఫైనల్ చేసుకున్నారు. 110 అప్లికేషన్లు వచ్చాయి అంటున్నారు కదా వైన్స్ లకు లాటరీ తీసినట్టు ఎందుకు లాటరీ తీయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడు లేని విధంగా లిక్కర్ సరఫరా చేసే సంస్థలకు రూ. 4500 కోట్లు బకాయిలు పడ్డారని అన్నారు.

# జీహెచ్ఎంసీ పరిధిలో కొత్త సేవలు




**దశ, హైదరాబాద్:** గతంలో డేట్ ఆఫ్ బర్త్ లేదా డెత్ సర్టిఫికేట్ జారీ చేయడానికి చాలా రోజుల సమయం పట్టేంది. ఇప్పుడు ఈ సర్టిఫికేట్ల జారీ మరింత వేగవంతం కానుంది. ప్రజలు సులవుగా వీటిని పొందేలా కొత్త సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చింది. తొలుత జీహెచ్ఎంసీ పరిధిలో దీనిని తీసుకొచ్చారు. నగరవాసులు డేట్ ఆఫ్ బర్త్, డెత్ సర్టిఫికేట్లు సులభంగా పొందేలా జీహెచ్ఎంసీ కొత్త అప్లికేషన్ తీసుకొచ్చింది. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహాయంతో నూతన సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టింది. తాజాగా ఈ అప్లికేషన్‌ను జీహెచ్ఎంసీ పరిధిలో లాంచ్ చేశారు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా నగరంలోని అన్ని ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్‌లను అనుసంధానం చేశారు. దీంతో ఏదైనా ప్రాంతంలో జననం లేదా మరణం జరిగినా వెంటనే సంబంధిన వార్డు పరిధిలో ఆటోమేటిక్‌గా నమోదు అవుతుంది. జవనం లేదా మరణం జరిగిన 21 రోజుల్లో ఆస్పత్రులు లేదా కుటుంబసభ్యులు వివరాలను నమోదు చేయాలి. గతంలో ఆస్పత్రుల నుంచి నేరుగా అధికారులు సమాచారం అడగడం వల్ల ప్రక్రియ ఆలస్యమయ్యేది. కానీ ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆటోమేటిక్‌గా వివరాలను నమోదయ్యే ప్రక్రియ ప్రవేశపెట్టారు.ఈ కొత్త అప్లికేషన్ ద్వారా వివరాలు వెంటనే నమోదు కావడం వల్ల వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తవుతుంది. దీంతో మీ సేవా కేంద్రాల ద్వారా ప్రజలు సులవుగా డేట్ ఆఫ్ బర్త్ లేదా డెత్ సర్టిఫికేట్లను పొందవచ్చన్నమాట. ఇక పేరు, అడ్రస్ మార్పులు కూడా ఈ సాఫ్ట్‌వేర్ వల్ల సులభతరం కానున్నాయి. హైదరాబాద్ ప్రజలందరూ ఈ సేవలను ఉపయోగించుకోవాలని అధికారులు చెబుతున్నారు. ఇటీవల జీహెచ్ఎంసీ పరిధిలోకి కొత్తగా 20 మున్సిపాలిటీలు వచ్చాయి. దీంతో వార్డు సంఖ్య కూడా పెరిగింది. గతంలో 150 వార్డులు ఉండగా.. ఇప్పుడు 300కి పెరిగాయి. దీంతో పాత విధానం ద్వారా సర్టిఫికేట్లను జారీ చేయడం కష్టతరంగా మారింది. దీంతో ప్రభుత్వం కొత్త సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తెచ్చిందని చెప్పవచ్చు.



## ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం: ఎస్పి నరసింహ ఐపిఎస్

- *సూర్యాపేట పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలు పరిశీలించిన ఎస్పి.*
- *144 సెక్షన్ అమలులో ఉన్నది, నామినేషన్ కేంద్రాల వద్ద పౌరులు గుంపులుగా చేరవద్దు.*

**దశ సూర్యాపేట ప్రతినిధి :** మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా బుధవారం సూర్యాపేట పట్టణ మున్సిపాలిటీ భవణంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల కేంద్రాల వద్ద అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియను ఎస్పి నరసింహ ఐపిఎస్ పరిశీలించి బందోబస్తు పర్యవేక్షణ చేసినారు. నామినేషన్ కేంద్రాలు పూర్తి సీసీ కెమెరాల నిఘాలో ఉన్నాయి అన్నారు. ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం, పోలీస్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిరంతరంగా తనిఖీలు నిర్వహిస్తాం, ఎలాంటి ప్రలోభాలకు లేకుండా ఓటర్లు స్వేచ్చగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా భద్రత కల్పిస్తాం. పోలింగ్ కేంద్రాల వద్ద నిభందనలు అమలు చేస్తున్నాం, 100 మీటర్ల పరిధిలో బారికేడింగ్ ఏర్పాటు చేశాము, పోలింగ్ కేంద్రాల పరిధిలో గుంపులుగా చేరవద్దు, 144 సెక్షన్ అమలులో ఉన్నది, ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 చెక్ పోస్ట్ లు, తనిఖీ టీమ్స్ ఉంటాయి, రూ.50 వేలకు మించి తీసుకువెళ్ళవద్దు అని కోరారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందస్తుగా రూ.5 లక్షల వరకు బైండోవర్ చేస్తున్నాము, బైండోవర్ నిభందనలు ఉల్లంఘిస్తే పూచీ నగదును రూ.5 లక్షలు జరిమానా కట్టిస్తామన్నారు. ఎస్పి వెంట స్థానిక ఆర్డీవో వేణుమాధవ్, డిఎస్పీ ప్రసన్న కుమార్, ఎమ్మార్వో కృష్ణయ్య, ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, మున్సిపల్ కమీషనర్ హనుమంత రెడ్డి, పోలింగ్ నామినేషన్ పరిశీలన అధికారులు ఉన్నారు.







## రాజశ్యామల యాగం లో మంత్రి దామోదర్ రాజనర్సింహ

**దశ, సంగారెడ్డి :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి లోని పోతిరెడ్డి పల్లి చౌరస్తా సమీపం లో దత్తగిరి ఆశ్రమం అద్వర్యం లో లోక కల్యాణార్థం నిర్వహించిన శ్రీ రాజ శ్యామల యాగం లో పాల్గొన్నారు . ఈ సందర్బంగా దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతి అవధూతగిరి మహారాజ్ గారి నేతృత్వం లో పండితులు , వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు తమ మంత్రోచ్చారణ తో రా,జశ్యామల యాగం ను మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిచే నిర్వహించారు .అనంతరం పూర్ణహుతి కార్యక్రమం లో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి: మంత్రులు జూపల్లి

**దశ, సుల్తానాబాద్ :** రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణారావుమాట్లాడుతూ..రెండుసంవత్సరాల కాలంలో పెద్దపల్లి లో 63 కోట్లు సుల్తానాబాద్ 15 కోట్లా రూపాయలతో అభివృద్ధి పరిచమని తెలిపారు. పెద్దపల్లి సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. 53 కోట్లతో ఆసుపత్రి నిర్మాణం, 80 కోట్లతో కోర్టు నూతన భవనం, వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టామని, 21 కోట్లతో రానున్న రోజుల్లో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచామని తెలిపారు.

### గెలిచే వారికి టికెట్లు

మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు గెలుపు గుర్రాలకు టికెట్లు కేటాయిస్తామని ఆశవాహులు నిరాశ చెందకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.



రెండు సంవత్సరాల కాలంలోనే 1000 కోట్ల రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి పరచడం సామాన్య విషయం కాదని అభివృద్ధికి మారుపేరు పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రామారావు అని అన్నారు. ఆశావాహులు ఎవరు నిరాశ చెందవద్దని పార్టీ వారికి సముచిత స్థానం కల్పిస్తుందని మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అనేక నామినేటెడ్ పదవులు లభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన ఎనిమిది లక్షల కోట్లకు అప్పులు కట్టేందుకు ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త ఆప్పులను తీసుకువచ్చి వాటిని తీరుస్తూ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని మరో ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లోనే ఉంటుందని కార్యకర్తలు ఎవరు నిరాశ చెందకుండా మున్సిపాలిటీలలో పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగిరేసేలా సహకరించాలని సూచించారు.

## బ్లాక్ మెయిల్ చెయ్యోద్దు

- *కాంగ్రెస్ లో చేరిన నేతలపై మాజీ ఎంపీ మధుయాష్కీ*



**దశ, హైదరాబాద్:** గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలు అభివృద్ధి కోసమే అంటూ బ్లాక్‌మెయిల్ చేయకుంటే మంచిదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ హితవు పలికారు. దానం నాగేందర్ అంశం స్పీకర్ పరిధిలో ఉందని అన్నారు. కొంతమంది పోలీసు అధికారులు ప్రజా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారని, పోలీసు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని హితవు పలికారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, మంత్రులు కలిసికట్టుగా పని చేస్తున్నారని మధుయాష్కీ అన్నారు.

ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఉప ముఖ్యమంత్రి, మంత్రులు సమావేశమయ్యారనేది అబద్ధపు ప్రచారం అన్నారు. ప్రతిరోజు వాళ్లంతా టచ్‌లోనే ఉంటారని అన్నారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌ల అంశంపై కూడా మధుయాష్కీ స్పందించారు. జీవన్ రెడ్డి పార్టీ మారాలనుకుంటే ఎప్పుడో మారేవారని అన్నారు. అలాంటి సీనియర్ నాయకులు పదవుల కోసం కాదని, పార్టీ కోసం పని చేస్తారని వ్యాఖ్యానించారు. సింగరేణిలో అక్రమాలు జరిగాయన్న బీఆర్ఎస్ ఆరోపణలపై మధుయాష్కీ స్పందిస్తూ, అసలు బొగ్గే తవ్వలేదు అవినీతి ఎక్కడ జరుగుతుందని అన్నారు.